# ఒకే క్షణంలో...

## కొత్తపల్లి ఉదయబాబు




"వధువు కావలెను.

ఒక ప్రఖ్యాత కంపెనీలో ఎం.డి.గా పని చేస్తున్న అందమైన యువకునకు తగిన వధువు కావలెను. వరుడి ఎత్తు అయిదడుగుల తొమ్మిది అంగుళాలు. ఎత్తుకు తగిన లావు. చూసిన వెంటనే మంచి అభిప్రాయం కలిగే మూర్తిత్వం. వయసు 24 సంవత్సరాలు. తల్లి బాధ్యత తప్ప ఇతర బాధ్యతలు ఏమీ లేవు. అయితే రీసెంట్‌గా జరిగిన యాక్సిడెంట్‌లో రక్తం పోయినపుడు డాక్టర్ అజాగ్రత్త వలన హెచ్ఐవి పాజిటివ్ ఉన్న రక్తం ఎక్కించబడింది. దాంతో ఎయిడ్స్ అటాక్ అయినట్లు రిపోర్ట్‌లో తేలింది. సంసారానికి పనికి రాని ఇంపోటెంట్‌గా డాక్టర్లు నిర్ధారించారు. అతనిని వివాహం చేసుకున్నాక అన్ని విధాల అతనికి సేవలు చేసే స్త్రీగా వధువు మసలాల్సి

వుంటుంది. కులమతాలతో పని లేదు. అందంతో అవసరం లేదు. కావలసిన వారు స్వయంగా గానీ పోస్టల్ ద్వారా గానీ సంప్రదించవచ్చు. జీవితంలో మగవారిచే మోసగింపబడిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

గమనిక:- ఆడది సహనానికి ఓర్పుకు ప్రతి రూపం అంటారు. నన్ను ఆదరించి నాకు తోడు నీడగా అటువంటి మానవత్వం గల వధువు లభిస్తుందని ఆశిస్తున్నాను.

"మురళీశ్రీనివాసన్"

ఆ పత్రికా ప్రకటన చూడగానే రవళి కళ్ళల్లో గిర్రున నీళ్ళు తిరిగాయి. ఎంతటి దయనీయ స్థితి!

ఈ రోజుల్లో డబ్బున్న కుర్రవాళ్ళకు అస్సలు ఒళ్ళు తెలియకుండా పోతోంది. వయసులో ఉన్నప్పుడు తల్లిదండ్రుల పెంపకమో, గారాబమో చెడ్డ అలవాట్లు వెంటనే చేసేసుకుంటారు. చేతులు కాలాక ఆకులు పట్టుకుంటారు.

రవళికి రవి గుర్తుకు వచ్చాడు.

ఎంతటి అందగాడు? ఎంతగా ప్రేమించింది తను అతన్ని? అతనితో ముద్దు మురిపాలు పంచుకోవాలని ఎంతగా మనసు పడింది? కాని తనను వదిలి నిర్దయగా వెనక్కు వెనక్కు చూస్తూ వెళ్ళిపోయిన ఆ రోజు తను ఎంతగా కుమిలిపోయింది?

ప్రతి మనిషికీ భగవంతుడు ఏదో ఒక లోటు పెడతాడు. ఆ లోటు భర్తీ చేసుకోవడం కోసం మనిషి 'మరో మనిషితోడు కోరతాడు. స్నేహితుడిగా కావచ్చు! మరే విధంగానైనా కావచ్చు.

ఏ తోడూ లేని అతనికి ఈ సమయంలో తన తోడు ఎంతైనా అవసరం.

అలాగే రవి లేని లోటు ఉన్న తనకు మురళిగారిని భర్తగా చేసుకునే అవకాశం ఇది. ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవడం మంచిది. 'ఆలస్యం అమృతం విషం' అన్నారు పెద్దలు.

అనుకున్నదే తడవుగా పెన్ను కాగితం అందుకుని అతనికి తన అంగీకారం తెలియచేస్తూ ఉత్తరం రాయడం మొదలు పెట్టింది రవళి.

"శ్రీ మురళీ శ్రీనివాసన్ గార్కి,

హృదయపూర్వక నమస్కారాలు. దిన పత్రికలో వధువు కావలెను అన్న మీ ప్రకటన చూసి ఇది రాస్తున్నాను.

మీ హృదయవిదారక దుస్థితి పగవాడికి కూడా రాకూడదు. వంద అబద్ధాలు ఆడైనా ఒక పెళ్ళి చెయ్యమన్నారు పెద్దలు. కానీ మీరు మీ ప్రకటనలోనే మీ వివరాలతో పాటు ఫ్రాంక్‌గా మీ పరిస్థితిని కూడా రాశారు. డబ్బు కోసం ఆశ పడి వచ్చే ఎందరో ఉన్నా ఎయిడ్స్ ఉన్న వ్యక్తిని భర్తగా పొందడానికి ఏ ఆడదీ ముందుకు రాదు నాకు తెలిసి. కానీ మీకు భార్యనై సేవ చేసే భాగ్యం నాకు ప్రసాదించమని మనసారా వేడుకుంటున్నాను.

ఎందుకంటే మీరు కోరిన విధంగా నేను ప్రేమించి భంగపడ్డాను. మా నాన్నగారు పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లి గూడెంలో హెడ్‌పోస్ట్‌మాస్టరుగా పని చేస్తున్నారు. బి.యస్.ఆర్.బి.లో సెలక్టయిన నేను హైదరాబాద్‌లో అప్పాయింట్‌మెంట్ రావడంతో తెలిసిన ఒక ఫామిలీలో పేయింగ్ గెస్ట్‌గా ఉంటూ జాబ్ చేస్తున్నాను.

అటువంటి సమయంలో అనుకోకుండా తుఫానులా ప్రవేశించాడు రవి. నేను ఉంటున్న ఫ్యామిలీ వారికి ఒకే ఒక పుత్ర రత్నం. అతన్ని చూసిన ప్రతి కన్నె పిల్ల అతన్ని తన గుండెల్లో ప్రతిష్టించుకుని తీరుతుంది. నన్ను విపరీతంగా ఏడిపించేవాడు అల్లరిచేసి.

అతనితో ఎంతగా ప్రేమలో పడిపోయానంటే ఆఫీసుకు వచ్చినా అతను నా బుగ్గమీద ప్రేమతో చేసిన గాట్లను తడుముకుంటూ గంటల తరబడి ఉండిపోయేదాన్ని. అలా బాస్ చేత చీవాట్లు తిన్న రోజులూ ఉన్నాయి.

ఇంతలో నాన్నగారి దగ్గర నుంచి ఉత్తరం. పెళ్ళి సంబంధాలు చూస్తున్నాం. అవసరమైనపుడు ఫోన్ చేస్తాం. రావడానికి వెంటనే రెడీగా వుండు అని!

నాన్నగార్కి నిర్మొహమాటంగా రాసేశాను. నేను రవిని ప్రేమిస్తున్నానని. అతన్ని విడిచి ఒక్కక్షణం కూడా ఉండలేనని! నా పెళ్ళంటూ జరిగితే హైదరాబాదు అబ్బాయితోనే జరగాలని!

ఇంతలో నాకు అశనిపాతంలా మరో ఎదురుదెబ్బ తగిలింది. రవిపట్ల నా ప్రేమని వాళ్ళ పేరెంట్స్ ఏమాత్రమూ అంగీకరించలేదు సరికదా! అతనిని వల్లో వేసుకుని అనుక్షణం అతనితో షికార్లు తిరుగుతున్నానని చేజేతులా తానే అతన్ని వారి నుంచి దూరం చేస్తున్నానని తీవ్రంగా మందలించారు.

రవితో స్నేహం మరచిపొమ్మన్నారు.


నా గుండాగినంత పనైంది.

రవిని మర్చిపోవడమా!

కానీ భగవంతుడుకి కూడా నా పట్ల దయ లేనట్లుంది. రవి ఫాదర్‌కు హైదరాబాదు నుంచి గుంటూరు ట్రాన్సఫరైందన్న వార్తతో నాకు మతిపోయినంత పనైంది.

రవిని నా తోడు నీడగా నిర్ణయించుకున్న నేను ఆ మాటే రవితో అంటే నవ్వేసేవాడు. నా చెవిలో ఏదో చెప్పాలనుకున్న అతన్ని ఆ రోజుల్లా ఆంటీ నాతో మాట్లాడనివ్వకుండా చేసేది.

అతన్ని అల్లుకుపోవాలని నా గుండెలకు





**"నిలకడ"గా వుండని "ధర" ఏది?**

"బంగారం ధర"!

✳ ✳ ✳

**దేని "ధర" పెరిగినా, దీని ధర మాత్రం పెరగదు. ఏమిటది?**

"చిత్తు కాగితాల ధర"!

✳ ✳ ✳

**"దేవుడు" "కొండ"పైనే వెలుస్తాడెందుకు?**

"నరులు" చేసే "పాపాలు" పై నుంచి బాగా చూడవచ్చని!

✳ ✳ ✳

**"కమిషన్స్" దేనికి?**

"ప్రజలు" శాంతించి, కొన్నాళ్ళకు మర్చిపోడానికి!

✳ ✳ ✳

**పంటలకు "ఎరువులు" దేనికి?**

"ప్రజలు' రోగాలతో అఘోరించడానికి!

✳ ✳ ✳

**"బాణసంచా" ఎందుకు?**

"గుడిసెలు" తగులబెట్టడానికి!

✳ ✳ ✳

**"పుష్కరాలు" దేనికి?**

పాలకసంస్థల "పొట్ట" నింపడానికి!

✳ ✳ ✳

**ఎవరు "ఘనుడు"?**

"చిత్తు కాగితాల వ్యాపారం"తో "సినిమాహాలు" కట్టినవాడు!

✳ ✳ ✳

**ఎన్ని "వ్యాపారాలు" వచ్చినా "ధోకా" లేని వ్యాపారం?**

"పాతబట్టలూ - స్టీలుసామాన్ల" వ్యాపారం!

✳ ✳ ✳

**సినిమాలలో "విలన్" దేనికి?**

హీరో చేత "తన్నులు" తినడానికి!

❋

అతని తల హత్తుకోవాలని ఎంతగానో ఉండేది నాకు. అతని చెంపకు నా చెంపను ఆనించి హాయిని అనుభవించాలనే అతని భావం గుర్తు వచ్చినప్పుడల్లా గుండెలవిసేలా ఏడ్చేదాన్ని!

చివరకు ఆంటీ, అంకుల్ వెళ్ళిపోతూ నన్ను తీవ్రంగా హెచ్చరించారు. రవికి నేను ఉత్తరాలు రాయడానికి వీలు లేదని!

రవిని తీసుకెళ్ళిపోతుంటే నా గుండె తరుక్కుపోయింది.

ఆ రోజు రవి చూసిన చూపు జన్మలో మర్చిపోలేను.

ఛ! బిడ్డ ప్రేమను అర్థం చేసుకోలేని వాళ్ళూ ఒక తల్లిదండ్రులేనా?అని కసి తీరా తిట్టుకున్నాను.

అప్పటి నుంచి వర్కింగ్ వుమెన్స్ హాస్టల్లో ఉంటూ ఒంటరి జీవితం గడుపుతున్నాను.

ఎన్ని లెటర్స్ రాసినా రవి నుంచి సమాధానం రాలేదు. ఆ విషయంలో ఆంటీ తన పంతం నెగ్గించుకుంది.

ఇది నా కథ. మురళీ! మీకు నా ఫోటో పంపిస్తున్నాను. నాకు కావలసింది నన్ను వటవృక్షంలా దాచుకునే నీడ! మీకు కావలసింది మనశ్శాంతిని కలిగించే తోడు. అందుకే మీకు సేవ చేస్తూ ఆ తృప్తిని నేను పొందగలనన్న నమ్మకంతోనే ఇది రాస్తున్నాను. సాధ్యమైనంత త్వరలో మీ రిప్లై కోసం ఎదురు చూస్తుంటాను.

- రవళి"

ఉత్తరం రాసి పోస్టు చేసింది.

తిరుగు టపాలోనే సమాధానం వచ్చింది రవళికి.

ఫలానా తేదీ ఫలానా సమయంలో ఇంటర్వ్యూకి రమ్మని.

✳ ✳ ✳

ఆ రోజు సెలవు పెట్టి వెళ్లింది రవళి.

అతను ఉంటున్నది పంజగుట్ట.

విజేత అపార్ట్‌మెంట్స్ పై స్టెయిర్‌లో.

కాలింగ్ బెల్ నొక్కగానే తలుపు తెరుచుకుంది.

ఒంటినిండా పమిట కప్పుకుని చేతులు జోడిస్తూ 'నమస్తే' అంది రవళి.

"నమస్తే! మీకోసమే వెయిట్ చేస్తున్నా! రండి కూర్చోండి!" సాదరంగా ఆహ్వానించి సోఫా చూపించాడు మురళి కొద్దిగా వంగి నడుస్తూ నడుం పట్టుకుని.


"నా పేరు రవళి! మీకు లెటర్ రాసింది నేనే!"

"ఎస్! మీ ఫోటో కూడా పంపారుగా! బైదిబై నా పేరు మురళీ శ్రీనివాసన్!" అంటూ తను పని చేస్తున్న కంపెనీ వివరాలు చెబుతుంటే ఆమె అతన్ని పరిశీలించసాగింది వూఁ కొడుతూనే.

జుట్టంతా సగం తెల్లగా సగం నల్లగా వుంది. మీసం కూడా! మనిషి చూడడానికి బాగానే ఉన్నాడు గాని ఎయిడ్స్‌కి చెందిన మనోవేదనతో కాబోలు కళ్ళ క్రింద నల్లని రంగు చారలు చాలా స్పష్టంగా కనిపిస్తున్నాయి. గడ్డం మాసిపోయి కళ్ళు నీరసంగా అతి దీనంగా ఉన్నాయి. వయసు అనుమానం లేకుండా 34 ఉంటుంది అనిపించింది రవళికి.

"మీ అనుమానం నాకు అర్థమైంది రవళి. చిన్నతనంలోనే నా జుట్టు నెరిసిపోయింది. ప్రొటీన్ లోపం. జీన్స్ డిఫెక్ట్ అన్నారు. రకరకాల మందులు వాడినా ఏమాత్రం తగ్గలేదు, సరికదా! తెల్లబడడం ఎక్కువైంది. అప్పటి నుంచీ మందులు వాడడం మానేశాను. మీ ఉత్తరం ఆసాంతం చదివాను. నన్ను వివాహం చేసుకోవడానికి ధైర్యంగా ముందుకు వచ్చినందుకు మీకెలా కృతజ్ఞతలు చెప్పుకోవాలో నాకు అర్థం కావడం లేదు. నిన్న ఒకామె వచ్చింది. నన్ను చూస్తూనే పారిపోయింది. ఎయిడ్స్ వున్న నన్ను చేసుకోవడానికి ఎవరూ రారని నిర్ధారించుకుంటున్న సమయంలో మీరు రావడం నా అదృష్టం" అన్నాడతను గాద్గదికంగా!

"బాధపడకండీ మురళీ! మీరు మీ వివరాలన్నీ



పత్రికా ముఖంగా అంత వివరంగా ఇచ్చినపుడు నేను నా వివరాలన్నీ ఇవ్వడం నా ధర్మం అనిపించింది. అందుకే మనసు విప్పి మీకు లెటర్ రాశాను."

"ఇంతకీ రవి ఎక్కడ ఉన్నాడు. పోనీ నన్ను చేసుకోవడానికి మీకు అభ్యంతరం అయితే అతను ఎక్కడున్నా వెతికించి పిలిపించి మీకిచ్చి వివాహం చేసే పూచీ నాది. ఈ జన్మకు నాకు పెళ్ళి యోగం లేదనుకుంటాను" అన్నాడతను బాధగా.

"రవిని నేను మర్చిపోని మాట నిజమే. అయితే అతను ఎక్కడున్నాడో నాకు తెలియదు. నేను రాసిన ఓ ఉత్తరానికి ఆంటీ కుండ బద్దలు కొట్టినట్టు లెటర్ రాశారు. 'నీ ప్రేమతో వాడిని పిచ్చివాడిని చేశావు. వాడు చంటి పిల్లాడిలా ఏడుస్తున్నాడు నిన్ను మర్చిపోలేక! ఇంకో ఉత్తరం నీ దగ్గర నుంచి వస్తే వాడి మీద నీకున్న ప్రేమ మీద ఒట్టే' అని!"

ఆమె కళ్ళల్లో నీళ్ళు చూసి అతను కలవరపడ్డాడు.

"మీ ప్రేమను పొందగలిగిన అతడు ఎంత అదృష్టవంతుడు?"

"నిజమే! కానీ ఇంత విశాల హృదయంతో నన్ను మీ జీవితంలోకి ఆహ్వానింపబడుతున్న నేను ఎంతో అదృష్టవంతురాలిని!" అందామె తదాత్మ్యంగా కళ్ళు మూసుకుని.

### అయామ్ వెరీ హ్యాపీ

దియామిర్జా ఒకవైపు సినిమాల్లో నటిస్తూనే బాయ్ ఫ్రెండ్ బంటీ సచ్‌దేవ్‌తో తనదైన ప్రేమ ప్రపంచాన్ని నిర్మించుకొని హాయిగా కాలం గడుపుతోంది. దియాను లైఫ్ ఎలా ఉందని ప్రశ్నిస్తే, 'నాకేం నన్ను అమితంగా ప్రేమించే బాయ్ ఫ్రెండ్, మంచి బ్యానర్స్‌తో సినిమాలతో నేను చాలా హ్యాపీగా' ఉన్నాను అని గర్వంగా చెప్పింది.

అతను రవళికేసి చూశాడు. తల మీద అక్కడక్కడ తెల్ల వెంట్రుకలు ఆమె లాగే ఒంటరిగా ఉన్నాయి. పెట్టుకున్న కళ్ళజోడులో ఆమె మరింత పెద్ద వయసు దానిలా కనిపిస్తోంది. ఈ మందు తిళ్ళు తిన్న తరువాత పెళ్ళీడు పిల్లలు ఇరవై నాలుగు ఏళ్ళకే ముసలి రూపు వచ్చేసి టెన్షన్లతో నీరసపడిపోతుంటే వృద్ధులు వూరపిచ్చుక లేహ్యాలు, వయాగ్రాలు వాడి మరీ కుర్రాళ్ళైపోతున్నారు. మనిషికి సరియైన సమయంలో సరియైనది జరగకపోవడమేనేమో విధి విలాసం అంటే!

"రవళీ! అన్ని విధాల నాకు మీ ఫ్రాంక్ నెస్ నచ్చింది. మీరు ఒప్పుకుంటే 'నువ్వు' అంటాను. అన్నట్లు మీ తరపున వివాహం గురించి మాట్లాడడానికి ఎవరైనా?" అతను ఆర్ద్రోక్తిగా ఆగిపోయాడు.

"అమ్మ, నాన్నలు చూసే సంబంధం నాకు ఇష్టం లేదు మురళిబాబు! మరీ అవసరం అయితే మన వివాహం అయిన తర్వాత ఒకసారి కనిపించి వద్దాం. మరి మీ అమ్మగారు...?"

"అమ్మ బాపట్లలో వుండి పొలాలన్నీ చూసుకుంటుంది. నువ్వు అన్నట్టుగా మీ వాళ్ళకు కనిపించి అటు నుంచి అటే బాపట్ల వెళ్ళి వద్దాం! బ్రతికినంత కాలం మనో వేదనతో కన్నా మనశ్శాంతిగా నాకంటూ ఒక తోడు ఉందనుకుని బ్రతకాలనుకోవడం తప్పు కాదనుకుంటాను."

"మీకేం కాదు మురళిబాబూ! మిమ్మల్ని అవసరమైతే నా ప్రాణాలన్నీ ధారపోసి మరీ రక్షించుకుంటాను."

"అయితే ఎల్లుండే మన వివాహం! రిజిస్ట్రార్ ఆఫీసులో! నీ ఫ్రెండ్స్‌తో నువ్వు అక్కడకు ఉదయం తొమ్మిది గంటలకు వచ్చెయ్. నేను నా ఫ్రెండ్స్‌తో వచ్చేస్తాను."

"కనీసం నెల రోజుల ముందు అప్లయి చేసుకోవాలేమో!" అందామె అనుమానంగా.

"సాక్షాత్తూ పెళ్ళిళ్ళ రిజిస్ట్రార్ మా ఫ్రెండు ఫాదర్! ఒక్క డేట్ తప్ప అన్నీ రెడీ చేసి ఉంచాను. నువ్వు ఊఁ అనడమే తరువాయి!"

"నేను ఊ అంటున్నాను." ఆమె అన్న తీరుకు అంత నీరసంలోనూ అతను నవ్వాడు. రవళి శృతి కలిపింది.

* * *

ఫ్రెండ్స్ సమక్షంలో రవళి, మురళిల వివాహం నిరాడంబరంగా జరిగింది. రెండ్రు రోజుల పరిచయంతోనే వారిలో కనిపిస్తున్న జీవకళ వారిద్దరికీ జీవితంపై ఆశని చిగురింపచేసిందనడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు.

స్నేహితులందరికీ 'ఫైవ్‌స్టార్'లో రిసెప్షన్ ఎరేంజి చేశారు నూతన దంపతులు. వారికి తెలియకుండా 'ఫస్ట్‌నైట్' ఆ హోటల్లోనే ఏర్పాటు చేశారు వారి ఫ్రెండ్సంతా!

తెలిసిన తర్వాత మురళి ససేమిరా, ఒప్పుకోలేదు.

"నేను ఇంపోటెంట్ అని తెలిసిన తర్వాత కూడా మీరు ఫస్ట్‌నైట్ ఏర్పాటు చేశారంటే మీరెంతటి మూర్ఖులో అర్థం అవుతోందిరా! ఒకవేళ ఏ రకంగానైనా నేను సక్సెస్ అయినా నా ద్వారా ఆమెకి ఎయిడ్స్ సంక్రమింపచేసి ఆమె జీవితాన్ని కూడా నిర్వీర్యం చెయ్యలేను", అన్నాడు

బాధగా.

"ఈ జీవితం మీది మురళీ! అస్తమానమూ నాకేదో ఉంది అనుకుని జీవితాన్ని నిస్సారం చేసుకునేకంటే నేను సంపూర్ణ ఆరోగ్యవంతుడిని అనుకుని సంతోషంగా ఉండడానికి ప్రయత్నిస్తే మంచిదని నా అభిప్రాయం. అయినా మేం సంసార సుఖం అనుభవించాలని గాని, జీవితం మీద ఆశలు పెంచుకోవడానికి గాని వివాహం చేసుకోలేదు. ఒకరికొకరు తోడు నీడగా ఉండటం కోసం! ఇలాంటి ఏర్పాట్లు చేసి మమ్మల్ని ఇబ్బంది పెట్టడం భావ్యం కాదు మీకు" అంది రవళి మురళి ఫ్రెండ్స్‌తో.

"అదేం కుదరదురా! ప్రతి మనిషి జీవితంలోనూ మొదటి రాత్రి మరపురాని రాత్రి! దాన్ని ఎంతగా సాఫల్యం చేసుకుంటే ఆ దాంపత్య జీవితంలో అదొక అపురూప జ్ఞాపకంగా మిగిలిపోతుంది. పదవ తరగతి పాసైన విద్యార్థికి మొదటి రోజు కాలేజీ అనుభవంలా, మొదటిసారి పుష్పవతి అయిన ఆడదానికి ఫంక్షన్ జరిగే సంబరంలా మొదటి సారి తాను నాటిన మొక్క విరబూసిన పూవుని చూసుకునే వ్యక్తి సంబరంలా! అత్యంత సంతోషాన్ని కలిగించే రోజు మొదటి రాత్రి. జీవితంలో అన్ని విధాల దగా పడి దంపతులైనా మీరిద్దరూ దాన్ని మిస్ కావడం మాకు ఇష్టం లేదు. అంచేత మీరు గదిలోకి వెళ్ళాల్సిందే! కనీసం ఆ వాతావరణం అయినా మీకు మానసిక శాంతిని కలిగిస్తుందని ఇలా చేశాం రా!" అన్నారు ఫ్రెండ్స్.

సరేనని అయిష్టంగా తలూపారు మిసెస్ రవళి, మిస్టర్ మురళిలు.

※ ※ ※

గదిలో ప్రవేశించిన మురళి గదంతా పరిశీలించాడు.

స్నేహితులు చాలా హడావుడీ చేశారు. చాలా ఖర్చయ్యే ఉంటుంది అనుకుంటూ మంచం మీద బాసిం మఠం వేసుకుని కూర్చున్నాడు మురళి.

"మీ గళ సీమను అలంకరించిన గర్వంతో మేమెంత ఎత్తులో ఉన్నామో చూశారా" అన్నట్లు గదిలోని అద్భుత కాంతి మీద పడి తళుక్కుమంటుంటే చెమ్కీలు చుట్టిన చేమంతి దండలు ఫుల్‌గా మేకప్ చేసిన రికార్డింగ్ డాన్సర్స్‌లా కొక్కేలకు ప్రక్కప్రక్కనే వేలాడుతున్నాయి. మీ జీవితం నిస్సారమైనా, కనీసం ఈ రోజైనా అమృతాన్ని కలబోసిన రుచిని నింపుకుని మీకోసం అంకితమవ్వడం కోసం మేం సిద్ధం అన్నట్లున్నాయి టీపాయ్ మీద రకరకాల పళ్ళాలలో అనేక రకాల స్వీట్లు. నేను ఆరోగ్యంగా ఉన్నాను అన్న జీవశక్తి మనిషికి నిండుదనాన్ని ప్రసాదిస్తుంది. ఆ నిండుదనం ప్రకృతి నుంచి పరిపూర్ణంగా పొంది మీ రక్తంలో రక్తంగా మారడానికి మేం సిద్ధం అన్నట్లుగా ఉన్నాయి పళ్లెంలోని రకరకాల తాజా పళ్ళు. మీ సమాగమంలో మీ మధ్య నలిగి నలిగి మీ తొలిరేయికి జీవన సౌరభాన్ని అందించడం కోసం ఆత్మార్పణకు సిద్ధమై శిక్షణ పొందిన సైనికుల్లా మదన సామ్రాజ్యాన్ని సంరక్షిస్తున్నట్లుగా కాట్‌పై అందంగా అలంకరించబడివున్నాయి నేవళమైన తాజా పువ్వులు రకరకాల రంగులతో.

చిరునవ్వుతో వాటిని పరిశీలిస్తున్న అతను తలుపు తీసిన చప్పుడవడంతో అటు తిరగబోతుంటే సరిగ్గా కరెంటుపోయింది.

పాల గ్లాసుతో లోపలికి అడుగుపెట్టిన రవళి వెనుకగా తలుపు మూసుకుపోయింది.

"ఏమండీ?" పిలిచింది రవళి.

"రవళీ" పిలిచాడతను.

"ఎక్కడ ఉన్నారండీ?" అడిగింది చీకట్లో తడుముకుంటూ.

"ఇక్కడ మంచం మీద ఉన్నానోయ్! మందు బిళ్ళ వేసుకోబోతుంటే కరెంటుపోయింది."

"మీకన్నీ తొందరే! నేనొచ్చి తీసి ఇచ్చేదాన్నిగా! పాలు తెచ్చాను పాలతో వేసుకోండి! అన్నట్టు మీ దగ్గరకు నేనెలా రాను?" అడిగింది రవళి.

"అలా స్ట్రెయిట్‌గా వచ్చేసెయ్! జాగ్రత్త. కాలు జాగ్రత్తగా ముందుకు వేస్తూ రా!" అతని సూచనను అనుసరిస్తూ ఆమె నెమ్మదిగా అతనికి దగ్గరగా వచ్చింది.

రవళి గ్లాసు అతనికి అందించింది.

ఆ గ్లాసు అందుకుని అతడు మరో చేత్తో కాట్ మీద ఆమెను తన ప్రక్కనే కూర్చోబెట్టుకుని ఆమెకు అభిముఖంగా తిరిగాడు మురళి.

అంత చీకట్లో కూడా ఇద్దరూ తెల్లని వస్త్రాలలో ఉన్నారని ఒకరికొకరికి అర్థమయింది.

సరిగ్గా అప్పుడే వెలిగాయి లైట్లు దేదీప్యమానంగా.

కెవ్వున అరిచి దూరంగా జరిగింది రవళి మురళిని చూస్తూనే. అతను తను చూసిన మురళీ శ్రీనివాసన్ కానే కాదు. మురళి అంతే! ఆమె తను చూసిన రవళి కానే కాదు.

కళ్ళ ముందు నక్షత్రాలు మెరుస్తున్నట్టుగా మెరిసే కళ్ళతో చూస్తుండిపోయాడు.


ఒక అపురూప లావణ్యవతి! మెరుపు తీగ! తను చూసిన వృద్ధాప్యపు ఛాయలు. నీరసపు నీడలు ఏమీ లేని ఒక నిండు యవ్వనవతి. తెల్లని దుస్తులలో.


అతని కన్నా మరీ ఆశ్చర్యంలో ఉంది రవళి. ఒక రొమాంటిక్ హీరో! పాల మీగడల బుగ్గలతో యవ్వన కాంతులు వెదజల్లుతున్న పురుషత్వంతో కనకాంబరపు రంగు పెదవులతో నిగనిగలాడిపోతున్న అద్భుతమైన మీసకట్టుతో ఒక కన్నె పిల్ల కలల రాజకుమారుడిలా మెడలో పులి గోరు పతకం వున్న పొడవైన గొలుసుతో తెల్లని సిల్కు వస్త్రాలలో మురళి!

"నువ్వు...నువ్వేనా?" అడిగాడు మురళి.

### ప్రియాంక లక్ ఎలా ఉందో?

మాజీ ప్రపంచ సుందరి ప్రియాంకా చోప్రా యాక్ట్ చేసిన రెండు సినిమాలు ఒకే రోజున రిలీజ్ కానున్నాయి. 'అందాజ్', 'ది హీరో' సినిమాలు ఏప్రిల్ 19వ తేదీన విడుదలవుతున్నాయి. ఇలా ఓ ప్రపంచ సుందరి నటించిన రెండు చిత్రాలు ఒకే రోజున రిలీజ్ కావడం ఇదే తొలిసారి.





ఫిబ్రవరి 21న 'జనని సాంస్కృతిక సమితి' ఆధ్వర్యంలో చెన్నయ్‌లో జరిగిన అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవంలో సీతారామనగర్ తెలుగు ప్రజాసంక్షేమ సంఘం కార్యదర్శి యర్రభనేని సీతారామయ్యాని సత్కరిస్తున్న 'జనని' ప్రధాన కార్యదర్శి గుడిమెట్ల చెన్నయ్య, ప్రసంగిస్తున్న పోపూరి విశ్వనాథ్‌గార్లని చిత్రంలో చూడవచ్చు.

"మీరు...మీరేనా...?" అడిగింది రవళి.

"ఇది...ఇది ఎలా సాధ్యం? నాకంతా కలగా ఉంది. రవళీ! రవిని ప్రేమించి మోసపోయిన ఆ రవళి ఈ రవళేనా?"

ఆమె అతి ముచ్చటగా అతని ముక్కు పట్టి లాగింది. అతని శరీరం ఆ స్పర్శకు రోమాంచితమై స్పర్శించిన మరువంలా అయింది.

"ఈ రవళి ఆ రవళే గానీ మీరు...మీరసలు నేను చూసిన మురళేనా? తుమ్మెద రెక్కల్లాంటి గిరజాల జుట్టు వున్న మీకు ఎయిడ్స్ అన్నా సంసారానికి పనికి రారన్నా నేనసలు నమ్మలేకపోతున్నాను."

అతడు ఆమెను ఒక్కసారిగా తన ఒడిలోకి లాక్కుని ఆమెను తన పరిష్వంగంలో బంధించాడు. అతని వెచ్చని వూపిరిలతో కూడిన మాటలు ఆమెకు మత్తును మైమరపును కలిగిస్తూ ఆమెకు అర్థం కాసాగాయి క్రమంగా!

"రవళీ! నా వివరాలన్నీ నిజమే! అయితే నాకే యాక్సిడెంటు అవలేదు. నాకే ఎయిడ్స్ రోగమూ లేదు. అమ్మ నన్ను ఎంత క్రమశిక్షణగా పెంచిందంటే ఎంతోమంది దుర్వ్యసనపరులున్న స్నేహితుల మధ్య నేను నియమనిష్టతో పవిత్రమైన జీవితం గడుపుతున్నానంటే నమ్ముతావా నవ్వు! నాకు నేనుగా నాకు ఇష్టమైన అమ్మాయిని వివాహం చేసుకునే అనుమతి మా అమ్మగారు నాకు ఇచ్చారు. అయితే ఈ హైదరాబాద్ నగరంలో ఎటువంటి కన్నె పిల్లను నమ్మాలో తెలియనంత ఫాస్ట్‌గా ఉన్నారు ఈ నాటి గర్ల్స్. అందుకే మానవత్వం నిండిన అందమైన మనసుగల అమ్మాయి కోసం అన్వేషించి చివరకు ఆలోచించి ఆ విధంగా పేపరు ప్రకటన ఇచ్చాను. అందానికి మాత్రం ప్రాముఖ్యత నిజంగానే ఇవ్వలేదు. అయితే నా అదృష్టం బాగుంది కావ్య కన్యలాంటి నువ్వు నాకు దొరికావు. భగవంతుడు నాకు ఇలా న్యాయం చేస్తాడని కలనైనా వూహించలేదు రవళీ! ఇపుడు చెప్పు. మరి నీ వివరాలు?" అడిగాడతను.

"నేను కూడా మీకు లెటర్‌లో రాసిన వివరాలన్నీ కరెక్టే. అయితే అమ్మ నాన్న నాకు మా అత్తయ్య గారి అబ్బాయినిచ్చి చేద్దామనుకుంటున్నారు. అతను తణుకు షుగర్ ఫ్యాక్టరీలో పని చేస్తున్నాడు. అక్కడ నా స్నేహితురాలిని ప్రేమిస్తున్నాడని కూడా తెలుసు. పైగా నా జాబ్ హైదరాబాద్‌లో. అంటే ఇక్కడ. ఇక్కడ జాబ్ చేస్తున్న వాడిని చేసుకుంటే ఇక్కడే లైఫ్ సెటిల్ చేసుకోవచ్చు అనుకుంటుండగా మీ ప్రకటన నన్ను ఆకర్షించింది. కావాలని ఏ పెళ్ళి కొడుకూ అలాంటి వివరాలు వివాహ ప్రకటనలో ఇచ్చుకోడు. అంతగా అయితే వివాహం అయ్యాక భార్యకు చెప్పుకుంటాడేమో! పైగా మగవాడి చేత మోసగింపబడిన స్త్రీలకు ప్రాధాన్యత అన్నారు. ఆ విధంగా మీ మానవత్వం చాటుకున్నారను కున్నాను. మీరు దొరకడం నిజంగా నా పూర్వ జన్మ పుణ్యమే" అందామె మంద్రంగా.

"అంటే ఒకే క్షణంలో ఒకే రకమైన ఆలోచనలు వేరు వేరుగా కలవడం వల్ల ఈ రోజు ఇక్కడ మన జంట ఏర్పడిందంటావు. ఎనీ హౌ గాడ్ ఈజ్ వితజ్! అన్నట్లు రవీ...!"

రవి మాట ఎత్తగానే ఆమె నవ్విన నవ్వుకి గది గదంతా ముత్యాలు రాలి దొర్లినట్లుగా ప్రతిధ్వనించింది.

"రవి అంటే మా ఆంటీ వాళ్ళ ఏడాది అబ్బాయిండీ! అనుకోకుండా వాళ్ళకి ట్రాన్స్‌ఫర్ అయితే వాళ్ళ అమ్మతో వాడిని పంపడానికి నా తల ప్రాణం తోక్కి వచ్చిందనుకోండి" అందామె ఆయాసపడుతూ!

మురళి చిరుకోపంగా చూశాడు. "రవి కొరికింది ఈ బుగ్గేనా?" అంటూ ఆమె అనుమతి కోసం చూడకుండా ఆ బుగ్గనుంచి పెదవులనాక్రమించాడు. గోడ మీద వాల్ హేంగింగ్‌లోని ష్..అంటున్న బాబు ఆ దంపతుల అనురాగ సంగమంలో ఎపుడూ తనను ఒక పాత్రనౌతానా అన్నట్లు చూస్తున్నాడు 'కార్యసిద్ధి'కి ఉపక్రమించిన ఆ జంటను చూసి.

❀

